# దేవుని జ్ఞానము క్రీస్తునందు పనిచేసెను

## (The Wisdom of God worked out in Christ)

## ఉపోద్ఘాతం

**పాఠ్యోద్దేశం:** "క్రీస్తునందు" అనే పదముయొక్క దివ్యమైన ప్రాముఖ్యతను అర్థం చేసుకొనుట.

మన గత పాఠాలలో మనం దేవుని గూర్చి నేర్చుకున్న గొప్ప సంగతులన్నియు "క్రీస్తునందు"న్న దేవుని సంఘంలోని ప్రతి సభ్యునికి ఎలా సంబంధించి ఉంటాయో ఈ పాఠంలో అర్థం చేసుకోవాలని కోరుతున్నాం. క్రింది లేఖనాలు క్రైస్తవులకు ఏ భావాన్నిస్తాయో స్పష్టంగా చూడాలని కోరుతున్నాం:

1 కొరింథీ. 1:2. "క్రీస్తుయేసునందు పరిశుద్ధపరచబడినవారు."

1 కొరింథీ. 1:24. "క్రీస్తు దేవుని శక్తియు దేవుని జ్ఞానమునై యున్నాడు."

1 కొరింథీ. 3:23. "మీరు క్రీస్తు వారు; క్రీస్తు దేవునివాడు."

1 కొరింథీ. 4:17. "అతడు క్రీస్తునందు నేను నడుచుకొను విధమును, అనగా ప్రతి స్థలములోను ప్రతి సంఘములోను నేను బోధించు విధమును, మీకు జ్ఞాపకము చేయును."

1 కొరింథీ. 6:15. "మీ దేహములు క్రీస్తునకు అవయవములై యున్నవని మీరెరుగరా?"

క్రిందివ్వబడినది **"దేవుని రాజ్యము"** అను నా పుస్తకములోని మొదటి భాగము, "మానవుని గూర్చిన సత్యము" అను మొదటి పాఠము నుండి సంగ్రహించబడినది.

*దేవుడు సర్వశక్తిమంతుడు. దేవుని గూర్చిన సత్యములో ఇది ఒకటి. ఎన్నో శక్తులున్నను, దేవుడు ఆ శక్తులన్నిటిమీద శక్తియైయున్నాడు. దేవుడు లేడని ప్రకటించువారు గలరు. అయినను, వారు ఒక సర్వశక్తిని గుర్తించుదురు. ఆ శక్తే దేవుడని బైబిలు సందేశము చాటుచున్నది. దేవుని శక్తివలనను యేసుక్రీస్తు ద్వారాను ఈ లోకము, అందలి సమస్తమును సృజింపబడెను (యోహాను 1:10 1 కొరింథీ 8:6; కొలొస్స 1:16; హెబ్రీ 1:2). "సర్వశక్తిగల దేవుడ"నని సృష్టికర్త తానే అబ్రాహాముతో పరిచయము చేసికొనెను (ఆది. 17:1). దేవునికి అసాధ్యమైనదేదైనా గలదా? యని అబ్రాహామును తరువాత ఆయనే ప్రశ్నించెను (ఆది 18:4). "దేవునికి సమస్తమును సాధ్యమే"యని యేసు తన శిష్యులతో పలికెను (మత్తయి 19:26). ఈ లేఖనములన్నియు సృష్టికర్తయైన మన దేవుడు, సర్వశక్తిగలవాడని బోధించుచున్నవి. దేవుడు సర్వశక్తి మంతుడు.*

*కీర్తనల గ్రంథకర్త, "దేవుడు సర్వజ్ఞుడ"ని వివరించుచున్నాడు. అనగా, దేవుడు సమస్తమును ఎరిగినవాడు. "మన ప్రభువు గొప్పవాడు ఆయన అధికశక్తి గలవాడు, ఆయన జ్ఞానమునకు మితిలేదు" అని ఆయన పలికెను (కీర్తనలు 147:5). 'మనుష్యులు లక్ష్యపెట్టువాటిని యెహోవా లక్ష్యపెట్టడు, మనుష్యులు పై రూపమునే లక్ష్యపెట్టుదురు కాని యెహోవా హృదయమును లక్ష్యపెట్టును," అని యెహోవా సమూయేలుతో చెప్పెను (1 సమూ 16:7). దేవుడు సమస్తమును ఎరుగునని యోహాను ప్రకటించెను (1 యోహాను 3:20).*

*దేవుడు "సర్వాంతర్యామి." అనగా, అంతటా ఉన్నవాడు (యిర్మియా 23:23-24). దేవుని వెదకవలెనని తన కాలములోని గ్రీకు తాత్వికులతో చెప్పుచు అపొస్తలుడైన పౌలు "... ఆయన మనలో ఎవనికిని దూరముగా ఉండువాడు కాడు" (అపొ. కార్య. 17:26-27) అని పలికెను.*

*దేవుని నిత్యత్వమును గూర్చి మోషే సాక్ష్యమిచ్చును. "పర్వతములు పుట్టకమునుపు భూమిని లోకమును నీవు పుట్టింపక మునుపు, యుగయుగములు నీవే దేవుడ" వని (కీర్తనలు 90:2) మోషే దేవుని గూర్చి గానము చేసెను. అయినను, అపొస్తలుడైన యోహాను, తన పత్రికలో ప్రేమను, దేవుని స్వభావలక్షణముల జాబితకు చేర్చెను (1 యోహాను 4:7, 8). ప్రేమ ఒక వ్యక్తియొక్క స్వభావ లక్షణము. దేవుని వ్యక్తిత్వమును గూర్చిన గ్రహింపు మనకిచ్చుటకు యేసు వచ్చెనని ఈ క్రింది లేఖనమును బట్టి గ్రహించుకొనగలము.*

> *"ఎవడును ఎప్పుడును దేవుని చూడలేదు, తండ్రిరొమ్మున నున్న అద్వితీయ కుమారుడే ఆయనను బయలుపరచెను"* — *యోహాను 1:18*

*దేవుడొక శక్తియని అనేకులు గుర్తించియున్నారు, కాని సర్వశక్తిగల ఆయన స్వభావ లక్షణములను గూర్చిన సత్యమును అర్థగించినందున, భయభ్రాంత హృదయముతో మాత్రమే ఆయనను పూజించుచున్నారు. మానవుల కొరకొక సందేశమును పరలోకము నుండి తీసుకొని యేసు భూలోకమునకేతెంచెను (యోహాను 3:31-33). ఆయన దేవుని యొద్దనుండి వచ్చెను తిరిగి దేవుని యొద్దకు వెళ్ళెను. యేసు లోకములో అనేక కార్యములు చేయవలసియుండెను. ఆయన వాటన్నిటిని దేవుని చిత్తాను సారముగా చేసియున్నాడు (యోహాను 4:34). దేవుడు పనిచేయుచుండుట ఆయన చూచియున్నట్లే, తానుకూడ పనిచేసియుండెను. ఆయన తనంతట తానుగా ఏమియు చేయలేదు. కావునా, దేవుని గూర్చి నేర్చుకొనుటకు యేసును గూర్చి మనము నేర్చుకొన వలసియున్నది (యోహాను 5:17-19).* **సంగ్రహణ సమాప్తం.**

## పాఠం

గత పాఠము యొక్క సారాంశ ఆలోచన:

దేవుని ప్రేమించువారి కొరకైన ఆయన మర్మమైయున్న జ్ఞానము (secret wisdom) జగత్తు పునాది వేయబడక ముందే ఆయన మనస్సులో ఉండెను. ఇది ఆయన చిత్తమైయున్నది మరియు ఆయన తన **చిత్తం పట్ల నమ్మతగినవాడు.** కొరింథునందున్న "లోకరాజ్య" ప్రజలకు అపొస్తలుడైన పౌలు **దేవుని చిత్తాన్ని** ప్రకటించాడు. ఆయన చిత్తాన్ని విశ్వాసములోను, పశ్చాత్తాపములోను

మరియు విధేయతలోను అంగీకరించిన వారు **దేవుని సంఘం** అయ్యారు. సంఘమనేది సాతాను లోకరాజ్యము నుండి బయటికి పిలువబడి "క్రీస్తునందు" దేవుని రాజ్యములోనికి మార్చబడిన వ్యక్తుల సమాజం. సంఘము ఈ వ్యక్తుల యొక్క స్వభావం (self) లో దేవుని రాజ్యంగా మారింది (లూకా 17:20, 21 చూడు), ప్రతి సభ్యుడు వ్యక్తి గతముగా తన హృదయము మరియు మనస్సులో ఆయన చట్టాలను వ్రాయనిచ్చి ఆయన పాలనను అంగీకరించటం వలన ఇది జరిగినది. సంఘముగా వారు దేవుని ఆలయం అయ్యారు. ఇది కేవలం భూమిమీద కొరింథులో జరిగింది. పరిశుద్ధాత్మ ద్వారా తండ్రియైన దేవుడు వారి ఆత్మలతో సహవసించటం వలన ఇది జరిగినది (2 కొరింథీ. 6:16; 13:14).

ప్రశ్న: అయితే "ఏ మాత్రమును చీకటి లేని" దేవునికి మరియు ఈ కొరింథీ విగ్రహారాధికులకు మధ్య ఇదంతయు ఎలా జరుగగలిగింది? ఈ ప్రశ్నకు మనము జవాబు వినాలి ఎందుకంటే, మన ప్రస్తుతకాలము, స్థలములో ఇదెలా సంభవిస్తుందో ఇది మనకు సమాచారమునిస్తుంది. ఈనాడు ప్రపంచమంతట దేవుని సంఘములో ఇది జరుగుతుంది. ఈ క్రింది లేఖనంలో జవాబు ఉంది:

> *దేవతలనబడినవారును ప్రభువులనబడినవారును అనేకులున్నారు. ఆకాశమందైనను భూమిమీదనైనను దేవతలనబడినవి యున్నను, మనకు ఒక్కడే దేవుడున్నాడు. ఆయన తండ్రి; **ఆయన నుండి సమస్తమును కలిగెను;** ఆయన నిమిత్తము మనమున్నాము. మరియు మనకు ప్రభువు ఒక్కడే; ఆయన యేసుక్రీస్తు; **ఆయన ద్వారా సమస్తమును కలిగెను;** మనము ఆయన ద్వారా కలిగినవారము. 1 కొరింథీ. 8:5, 6.*

సమస్తమును తండ్రియైన దేవుని **నుండి** క్రైస్తవులకు కలుగుతాయని దయచేసి గమనించండి, కాని అవి తప్పకుండా యేసుక్రీస్తు **ద్వారా** కలగాలి.

1. నమోదు చేయబడిన రెండు కొరింథీ పత్రికలలోను దేవుడు **తండ్రి**గా తెలియజేయ బడ్డాడు. మనమెప్పుడైతే "వారి మధ్య నుండి" బయటకు వస్తామో అప్పుడు క్రైస్తవులమైన మనం దేవుని కుమారులుగాను కుమార్తెలుగాను మారతాం. 2 కొరింథీ. 6:17, 18. "కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను; సమస్తమును దేవుని వలననైనవి; ఆయన మనలను క్రీస్తు **ద్వారా** తనతో సమాధానపరచుకొని, ఆ సమాధానపరచు పరిచర్యను మాకు అనుగ్రహించెను" (2 కొరింథీ. 5:17, 18). సమాధానపరచటం అంటే సంబంధ మార్పు (గలతీ. 4:7). పాపానికి మరియు మానవ జ్ఞానమునకు బానిసలైన మానవులు క్రొత్తజన్మ ద్వారా దేవుని బిడ్డలవుతారు (1 కొరింథీ. 6:20; 7:21, 22).
2. లేఖనాలు "దేవుని **జ్ఞానము మర్మమైనట్టుగా**" బయలుపరచెను (1 కొరింథీ. 2:7). పైన చెప్పబడినదంతయు, దేవుడు మానవుల్ని మరియు లోకాన్ని సృష్టించక ముందు ఉన్న దేవుని జ్ఞానమైయుండెను; ఆదాము, హవ్వ నిబంధన మీరిన తరువాత చాలా కాలము వరకు దేవుడు మానవుల కొరకైన తన ప్రణాళికను పూర్తిగా నెరవేర్చలేదు. "అయితే కాలము సంపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను; ఆయన స్త్రీయందుపుట్టి, మనము దత్తపుత్రులము కావలెనని ధర్మశాస్త్రమునకు లోబడియున్నవారిని విమోచించుటకై ధర్మశాస్త్రమునకు లోబడినవాడాయెను" (గలతీ 4:4, 5). "దేవుడు ప్రభువును లేపెను; మనలను కూడ తన శక్తివలన లేపును" (1 కొరింథీ 6:14) "అది లోకాధికారులలో ఎవనికిని తెలియదు; అది వారికి తెలిసియుండిన యెడల మహిమా స్వరూపియగు ప్రభువును సిలువ వేయక పోయియుందురు" (1 కొరింథీ. 2:8) అని పౌలు వ్రాసాడు, . అతనికి సంబంధించి కూడ ఇక్కడ చూచించుకొని యుండవచ్చును. అర్థం చేసుకొనని నాయకులలో అతడు కూడ ఒకడు (1 తిమోతి 1:12-14). దమస్కుకు వెళ్ళేదారిలో సౌలుకు యేసు తన్నుతాను పరిచయం చేసుకొని ఉంటాడు (అపొ. కార్య. 9:4-6). హెబ్రీభాష మాట్లాడు ఇశ్రాయేలీయుడైన సౌలు, అన్యులకు అపొస్తలుడైన పౌలు అయ్యాడు (2 కొరింథీ. 11:22; అపొ.కార్య. 26:27, 28). చరిత్రలో ఈ సందర్భములో, "ఆదామునందు అందరు ఏలాగు మృతి పొందుచున్నారో, ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రతికింపబడుదురు" (1 కొరింథీ. 15:22) అను ఒక సాధారణ వాక్యములో పరిపక్వత చెందిన మానవులందరి స్థితిని పౌలు వివరించాడు.
3. పౌలు తనను తాను యేసుక్రీస్తునకు అపొస్తలునిగా కొరింథీయులకు పరిచయం చేసుకున్నాడు. అతడు యేసు వలన పంపబడ్డాడు; అయినను, **దేవుని చిత్తము** అనేది యేసుకు మరియు పౌలుకు కార్యాచరణ నిమిత్తం నడిపించు శక్తియై యుండెను. భూమి మీద యేసు తన జీవితంలో ఒక ప్రాముఖ్యమైన ఉద్దేశాన్ని కలిగియున్నాడు. అది దేవుని చిత్తాన్ని జరిగించడమే (యోహాను 4:34). దేవుడు మరియు యేసు ఒక చిత్తాన్ని కలిగియున్నారు. ప్రజలకు ఒక చిత్తం ఉంది. దేవుని చిత్తం, అలాగే మానవుల చిత్తం అనేది మనస్సులో నిర్ణయించుకున్నదానికి మరియు కార్యం జరిగించడానికి మధ్య పనిచేస్తుంది (1 కొరింథీ. 7:37).

   మనస్సులో తీసుకున్న నిర్ణయాలు నిర్ణయించిన పనిని కొనసాగించునట్లు **చిత్తాన్ని జరిగించటానికి నియంత్రణ** చేయ గలుగుతాయి. ఒక వేళ వారు తమ మనస్సుతో తమ చిత్తాన్ని నియంత్రించు కోగలిగితే, ఒక వ్యక్తి మనస్సులో ఒక నిర్దిష్టమైన అంశాన్ని గూర్చి నిర్ణయించబడినదే వారు "చేయడానికున్న చిత్తం"గా మారుతుంది. దేవుడు సమర్థుడు. యేసు సమర్థుడని ఋజువు చేసుకున్నాడు. సృష్టికి ముందు దేవుడు తన మనస్సులో నిర్ణయాలను తీసు కున్నాడు. అవి ఆయన చిత్తంగా మారాయి. యేసు తన మనస్సులో దేవుని చిత్తాన్ని

కలిగి భూమి మీదకు వచ్చాడు మరియు ఆయన దేవుని చిత్తం కార్యరూపం దాల్చునట్లు తన చిత్తాన్ని నియంత్రించుకున్నాడు.

4. "చేయడానికున్న చిత్తం" అనేది మానవునికివ్వబడిన వరం. నమ్మకస్తులైన క్రైస్తవులు "క్రీస్తు మనస్సు"ను నూతన సృష్టి కొరకైన గురి వలె కలిగియుంటారు (1 కొరింథీ. 2:16). ప్రతిఫలంగా, దేవుని చిత్తం మన చిత్తంగా మారుతుంది. మన బాప్తిస్మానికి ముందు మన మారుమనస్సులో ఆయన చిత్తాన్ని అంగీకరించడానికి నిర్ణయం తీసుకుంటాము. మన ఆత్మీయ ఎదుగుదలలో దేవుని చిత్తం మన చిత్తానికి బదులుగా భర్తీ చేయబడటం కొనసాగుతుంది. మనం పరిశుద్ధ పరచబడుట ద్వారా దేవుని రాజ్యము యొక్క శక్తి మనలో ఉంటుంది (1 కొరింథీ. 4:20; మత్తయి 6:10; లూకా 17:20, 21). "నేను నాటితిని, అపొల్లో నీళ్లు పోసెను, వృద్ధి కలుగజేసినవాడు దేవుడే" (1 కొరింథీ. 3:6) అని పౌలు కొరింథీయులకు చెప్పాడు.

5. మన ప్రశ్న ఏమిటంటే, "దేవుడు దానికి ఎలా వృద్ధి కలుగజేసాడు?" దీనికి "దేవుని జ్ఞానము మరియు శక్తి అవసరమైయున్నది."

   ఎ. పరిశుద్ధాత్మ వలన దేవుని చిత్తము పౌలుకు బయలు పరచబడింది (1 కొరింథీ. 2:12, 13). ఇది "దేవుని జ్ఞానము మర్మమైనట్లుగా, మన మహిమ నిమిత్తము నియమించబడిన జ్ఞానము" (1 కొరింథీ. 2:7). పౌలు ఈ "ఆత్మీయ సత్యాలను ఆత్మీయ మాటలతో" కొరింథునందున్న ప్రజలకు వ్యక్తపరిచాడు. క్రీస్తు రక్తమునందు ఇది దేవుని క్రొత్తనిబంధన (మత్తయి 26:27-29; హెబ్రీ. 8:9).

   బి. కొరింథులోనున్న కొంత మంది ప్రజలు ఈ శుభవార్తను నమ్మి తమ విశ్వాసాన్ని దీనియందు ఉంచి తమ విశ్వాసము పట్ల విధేయులయ్యారు. వారు దేవుని చిత్తాన్ని అంగీకరించడానికి ఇష్టపడుతున్నారు, కాని పరిస్థితులన్నిటిలోను దేవుని చిత్తాన్ని జరిగించడానికి తమ చిత్తాన్ని నియంత్రించుకోలేని వారై యుండిరి. వారు దానిని తమ నీతియుక్తమైన ప్రవర్తనగా మలచుకోలేక పోయారు. వారి కార్యాలన్నియు నీతిగలవి కావు. వారికి దేవుని కృప అవసరమై యుంది, వారికి మరియు మనకు కృపనివ్వడానికి దేవుడు యేసును మృతులలో నుండి లేపెను (1 కొరింథీ. 6:14). క్రైస్తవులు నీతిని తమ అభ్యాసముగా చేసుకొంటారు. అది మన విశ్వాసము. దీని కొరకు మరియు క్రొత్తనిబంధన యొక్క రక్తములోని విశ్వాసము కొరకు, యేసు నీతిమంతుడై నట్లుగా మనము నీతిమంతులముగా లెక్కింపబడ్డాము (1 యోహాను 1:7; 3:7; రోమా 3:21-26; 4:25-5:1).

6. "క్రీస్తునందు"గా గుర్తించబడిన కాలములో ఒక రాజ్యాన్ని ప్రవేశపెట్టి నిర్వహించ టానికి సిలువ దేవుని శక్తియు జ్ఞానమునైయున్నది. దేవుడు పరిశుద్ధుడు మరియు నీతిమంతుడు. "దేవుడు వెలుగైయున్నాడు; ఆయనయందు చీకటి ఎంత మాత్రమును లేదు" (1 యోహాను 1:5). సంఘంలో ఒక పాపియైన సభ్యుడు సహవాసంలో చేర్చబడియున్నాడని పౌలు తెలుసుకున్నప్పుడు, "మీరు పులిపిండి లేనివారు గనుక క్రొత్త ముద్ద అవుటకై ఆ పాతదైన పులిపిండిని తీసిపారవేయుడి. ఇంతే కాక క్రీస్తు అను మన పస్కాపశువు వధింపబడెను" (1 కొరింథీ. 5:7) అని అతడు వ్రాసాడు.

   *అయితే ఆయన మూలముగా మీరు క్రీస్తుయేసునందున్నారు. -అతిశయించువాడు ప్రభువునందే అతిశయింపవలెను అని వ్రాయబడినది నెరవేరునట్లు దేవుని మూలముగా ఆయన మనకు జ్ఞానమును నీతియు పరిశుద్ధతయు విమోచనమునాయెను. 1 కొరింథీ. 1:30.*

   *మీలో కొందరు అట్టివారై యుంటిరి గాని, ప్రభువైన యేసుక్రీస్తు నామమునను మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి, పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి. 1 కొరింథీ. 6:11.*

7. సిలువను గూర్చి ప్రకటించబడినది ఏమనగా, "ఆయన యూదులకు ఆటంకము గాను అన్యజనులకు వెఱ్ఱితనముగాను ఉన్నాడు; గాని యూదులకేమి, గ్రీసు దేశస్థుల కేమి, పిలువబడిన వారికే **క్రీస్తు దేవుని శక్తియును దేవుని జ్ఞానమునై యున్నాడు"** (1 కొరింథీ. 1:24). దేవుని జ్ఞానములో, మెల్కీసెదెకు క్రమం చొప్పున, యేసు ప్రధాన యాజకునిగా ఉండునట్లు, దేవుడు యాజకత్వాన్ని స్థాపించాడు. మరియు ఆయన యేసు రక్తమునందు ఆయన క్రొత్త నిబంధనను స్థాపించాడు (హెబ్రీ. 4:14-16). అలాగే ఆయన ప్రజలపై ప్రభువుగా దేవుని కుడిపార్శ్వమున యేసు కూర్చుండునట్లు నియమించాడు. "నేను నీ శత్రువులను నీ పాదములకు పాదపీఠముగా చేయు వరకు నా కుడి పార్శ్వమున కూర్చుండుము" (హెబ్రీ. 1:13). ఆయన "క్రీస్తునందు"గా గుర్తించబడిన ఒక ఆవరణాన్ని వృద్ధిపరిచాడు. ఈ ఆవరణమునందు సంఘము క్రీస్తు శరీరముగా పని చేస్తుంది (1 కొరింథీ. 12:12-27).

8. వ్రాయబడిన రెండు పత్రికలలోను కొరింథీ సంఘము **దేవుని సంఘముగా** గుర్తించబడింది. 1 కొరింథీ. 10:32; 11:22; 15:9లో సాధారణ సభ్యత్వం కోసం పౌలు "దేవుని సంఘము" అని గుర్తించు పదజాలాన్ని ఉపయోగించాడు. సంఘం కూడుకొను స్థలం ముందు ఒక బోర్డు మీద సరైన పేరును సృష్టించడం అతని ఉద్దేశం కాదు. రోమా 16:16లో, "క్రీస్తు సంఘములన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి" అని పౌలు సంఘాన్ని క్రీస్తుతో గుర్తించాడు. 1 కొరింథీ. 8:5, 6లో ఉన్న వరుసల సందర్భానికి సంబంధించి మనం ఈ పదజాలాలను అర్థం చేసుకోగలము. "ఆయన నిమిత్తము మనమున్నాము"అనేది తండ్రియైన

దేవుడ్ని సూచిస్తుంది. "మనము ఆయన ద్వారా కలిగిన వారము" అనేది యేసుక్రీస్తును సూచిస్తుంది. "నా సంఘమును కట్టుదును" అని యేసు చెప్పినప్పుడు మాత్రమే కాకుండా ఎల్లప్పుడూ ఆయన తన మనస్సులో దేవుని చిత్తాన్ని కలిగియుండెను (మత్తయి 16:18). తండ్రియైన దేవునికి యేసు తన సంఘమును నిర్మించాడు.

దేవుని సంఘము యేసు రక్తంతో కొనబడింది; అయినను, ఆయన తన రక్తాన్ని చిందించింది దేవుని చిత్తం మేరకే కాని తన స్వంత చిత్త ప్రకారం కాదు (మత్తయి 26:39; అపొ. కార్య. 20:28; 2 కొరింథీ. 5:21). సిలువ పైన యేసు మరణం దేవుడు తన స్వంత నీతి పట్ల నమ్మతగినవాడని తెలియజేస్తుంది (రోమా 3:21-26; 5:8; 1 కొరింథీ. 15:3, 4; 1 పేతురు. 1:17-21).

9. "క్రీస్తునందు" రాజ్యములో అంతా నూతనత్వమే అను ఉద్దేశం, సిలువపై యేసు మరణము, విశ్వాసులైన యూదులు మరియు అన్యులకొరకు తెరువబడిన ఆత్మీయ ద్వారము (అపొ. కార్య. 14:27; 1 కొరింథీ. 1:22-24). దేవుని నిత్యరాజ్యములో దేవుని కొరకు పిల్లలను అభివృద్ధి పరచుటకు, రాజు, యాజకుడుగా యేసుక్రీస్తు యొక్క పరిపాలన కొరకు, యేసు ప్రాయచిత్తార్ధ బలి దేవుని ఏర్పాటైయున్నది. "దేవాలయపు తెర పైనుండి క్రింది వరకు రెండుగా చినిగెను" (మత్తయి 27:51). అప్పుడు యేసు ప్రాయచిత్తార్ధ బలి క్రైస్తవుల కరుణాపీఠం అయింది. "ఈ నిరీక్షణ నిశ్చలమును, స్థిరమునై, మన ఆత్మకు లంగరువలె నుండి తెరలోపల ప్రవేశించుచున్నది. నిరంతరము మెల్కీసెదెకు క్రమము చొప్పున ప్రధానయాజకుడైన యేసు అందులోనికి మనకంటె ముందుగా మన పక్షమున ప్రవేశించెను" (హెబ్రీ 6:19, 20). దేవాలయములో తెరవెనుక స్థలము "అతి పరిశుద్ధ స్థలము." దయచేసి హెబ్రీ 9:1-5 చదవండి. హెబ్రీ 9:5లోని "కరుణాపీఠము" అనుమాట "hilasterion" అను గ్రీకు మాట నుండి తర్జుమా చేయబడినది. రోమా 3:25లో క్రైస్తవుల కొరకు విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట అను కృప సిద్ధాంతము ఎలా పనిజేస్తుందో పౌలు వివరించినప్పుడు, అతడు ఈ మాటనే ఉపయోగించాడు. "క్రీస్తునందు" అను ఆత్మీయ వాస్తవం దేవుని జ్ఞానము. అది కరుణాపీఠమునకు ఉన్న సంబంధమును బట్టి నిర్వచించబడినది. క్రైస్తవులు కరణాపీఠముపై నివసిస్తారు. "క్రీస్తునందు" రాజ్యము, దేవుని రాజ్యముయొక్క "మానవ పరిమాణపు" వాతావరణములో ఇప్పుడు ఉనికి కలిగిఉంది (యోహాను 18:36; అపొ.కార్య. 2:32-36; కొలొస్స 1:10-14).

లోకంలో ఉన్న పరిపక్వత గల ప్రజలు పరిశుద్ధులు గాని నీతిమంతులు గాని కారు. సంఘంగా బయటికి పిలువబడిన ప్రజలను గూర్చి కూడా అదే చెప్పబడగలదు; అయినను, దేవుని చిత్తం ఏమిటంటే మనం రెండు లక్షణాలలోను అభివృద్ధి చెందడమై యున్నది. క్రైస్తవులు "దేవుని వ్యవసాయమును దేవుని గృహమునైయున్నారు" (1 కొరింథీ. 3:9). నేడు క్రైస్తవుల కొరకు సిద్ధపరచబడిన "క్రీస్తునందు" అనే ఆత్మీయ రాజ్యం దేవుని జ్ఞానమైయున్నది (1 కొరింథీ 1:30). విశ్వాసులైన క్రైస్తవుల కోసం ఇది ఒక శక్తివంతమైన వాతావరణమైయున్నది. దేవుని పిల్లలుగా మన అభివృద్ధి కొరకు ఈ వాతావరణము సంపూర్ణమైనది. మన ఆత్మీయ ఎదుగుదల "మహిమ నుండి అధిక మహిమకు" వృద్ధిచెందుతుంది (2 కొరిందీ3:18). ఆదాము, హవ్వలు నిబంధన మీరకముందు వారి కొరకు దేవుడు ఏర్పాటు చేసిన అవే లక్షణాల ద్వారా క్రీస్తునందలి మానసిక/ఆత్మీయ వాతావరణం అభివృద్ధి చెందవలసియున్నది. వారికి మరణ భయం లేదు, అపరాధభావం లేదు మరియు దేవుడు వారితో సహవాసం కలిగియున్నాడు. వేదాంతములు, నీతిసూత్రాలు మరియు అభ్యాసముల యందలి క్రైస్తవుల విశ్వాసము, భయము, అపరాధభావము లేని మరియు దేవునితో సహవాసము 24/7 (వారానికి ఇరవైనాలుగు గంటలు) కలిగిన స్థితిని సూచించుటకు క్రింది చార్టు ఏర్పాటు చేయబడినది. మనం కలిగియున్న విశ్వాసమునకు మనం విధేయులమైయుంటాము (రోమా1:5). విశ్వాసమనందలి మన అభివృద్ధి, మన నీతియుక్తమైన విధేయత మన అలవాట్ల యొక్క గుణాన్ని వివరిస్తుంది.



## చర్చ కొసం ప్రశ్నలు

1. ఆయన జగత్తు పునాది వేయక ముందు దేవుని “మర్మమైయున్న జ్ఞానము” ఏమిటి?
2. సంఘము అనగా ఏమిటి?
3. ఏ రీతిగా ఒక సంఘము దేవుని రాజ్యంగా మారుతుంది?
4. “ఎవడైనను క్రీస్తునందున్న యెడల, వాడు నూతన సృష్టి” అనే వాక్యంలో నూతనమైనది ఏమిటో వివరించండి.
5. ఒక వ్యక్తి చిత్తం ఎలా పని చేస్తుందో వివరించండి.
6. ఒక క్రైస్తవుని ఆత్మీయ ఎదుగుదలకు “దేవుని చిత్తము” మార్పు ఎలా కలుగ జేస్తుంది?
7. క్రైస్తవుల ఆత్మీయ ఎదుగుదల కోసం దేవుడు ఉపయోగించే కొన్ని సాధనాలు ఏమిటి?
8. ఆదాము, నిబంధనను అతిక్రమించిన తర్వాత మానవాళి సహవాసం కొరకు దేవుడు ఎలాంటి ఏర్పాట్లను చేసాడు?
9. “క్రీస్తునందు” అనే పదజాలాన్ని అర్థం చేసుకోవడానికి హెబ్రీ పత్రికను అభ్యసించడం ఎంత వరకు ప్రాముఖ్యమైనది?
10. పౌలు, కొరింథీ క్రైస్తవులను దేవుని సంఘముగా గుర్తించడం ఎంత వరకు సమంజసం? అతడు రోమాలోనున్న పరిశుద్ధులకు వ్రాసినప్పుడు ఆ క్రైస్తవులనే “క్రీస్తు సంఘములు”గా సూచించటం ఎంతవరకు సమంజసమో వివరించండి.
11. సంఘ దృక్పథం క్రీస్తు శరీరమైయుండి, పదవ ప్రశ్నకు మీరిచ్చే జవాబులో ఎలా సరిపడునో వివరించండి.
12. ఒక సంఘ సభ్యుడు వ్యవసాయముగాను మరియు గృహముగాను ఉన్న సాదృశ్యాలను పౌలు ఉపయోగించాడు. ఒక్కొక్కటి సూచించేది ఏమిటి?